
తమ్ములతో మాటలు చెప్పుచున్నదో, నదీతీరమున సంచరించుచున్నదో! ఎక్కడ నున్నదని వెదకి తెత్తువు? వచ్చి చెప్పుడామె తనంతనే!”

పిమ్మట నొక శ్లోకముఁ జదివి తదర్థము నామెకు విశదీకరించి శ్రీనివాసరా వొక్కమా రామెను దిలకించెను. ఆమె కనులం దశ్రుకణములు విలసిల్లియుండెను.

“శాంతా! నీ మధురమందహాస మెటు మాయమైనది? వివాహమునకుఁ బూర్వము నేను మీయింటికిఁ బలుమారు వచ్చుచుంటినిగదా! అప్పుడు నీయాననము హర్షానందతేజ మొలుకుచుండెడిది. కాని యిప్పుడు నీవుదాసీన భావముతో నున్నట్లు కనఁబడుచుంటివి! గుప్త విచారమేదియో నీహృదయమున గాఢముగ నెలకొని



శాంత: “ఏమి? శ్లోకమా!” అని యాశ్చర్యచకితయై యడిగెను

శ్రీనివాసుఁడు నగుమోముతో “శాంతా, నీవెంతటి కోమలహృదయవే! ఈశ్లోకము విని నీకంత దుఃఖమేలఁ కలుగవలెను?” అనెను.

శాంత “ఏమి? శ్లోకమా?” అని యాశ్చర్యచకితయై యడిగెను.

శ్రీనివాసున కిప్పుడు తెలిసెను. ఆమె హృదయ మన్యవిచారవ్యాప్తమై యున్నది. హృదయమున నట్టిదో దారుణ యాతన యగుచున్నది; కవితకడ నామె మన సుండలేదు. ఆకనులందలి యశ్రువు లాశ్లోకార్థమునకుఁ గలిగినవి కావు? అతఁడు చదువుట చాలించెను. పుస్తకము బల్లపైఁ బడవైచి, యాతఁడు శాంతను సమీపించెను. కన్నీరుఁ దుడుచుచు నీవిధముగఁ బలుక సాగెను.

యున్నట్లు తోఁచుచున్నది. పూర్వము నీవు నాతో నెంతయో పలుకుచుందువు; ఒకానొక యజ్ఞాన బాలికవలె నెంతో యుల్లాసముతో నుండుదానవు; అవి యన్నియు నిప్పు డేమైపోయినవి? నీ వింత ఖిన్నవగుటకుఁ గారణమెట్టిది? పలుకరించినను బ్రత్యుత్తరము దగురీతి నొసఁగుటలేదు. కారణమేమి? మన వివాహ మాడినందుల కిప్పుడు నీకుఁ బశ్చాత్తాపముచుండలేదు కదా, శాంతా!”

ఈప్రేమపూర్వకోపచారభాషణము లాకర్ణించి, యామె దుఃఖము వృద్ధింగత మయ్యెను. ఆమె యాస్థితిలోనే గద్గదస్వరముతో నస్ఫుటముగాఁ బలికెను. “ఇట్టిటికి? వివాహమాడినందులకుఁ బశ్చాత్తాపముకాదేల? నాకు సర్వస్వము మీరు! మీ సాన్నిధ్య

అటుపై మాట యామెనోట వెడల లేదు. లజ్జా పశ్చాత్తాపదుఃఖము లొక్కటై నామెంజుట్టుముట్టి మౌనముద్రికఁ దగిల్చివేసెను.

ఆమె యాడిన విచిత్రభాషణము విని శ్రీనివాసుఁడు విస్మయచకితుఁ డయ్యెను! ఆ భాషణాంతరమందలి భావ మాతనికి స్పష్టముగా గోచరము కాలేదు. అతఁ డది యెఱుఁగుటకొఱకు గంభీరముగా "కాంతా, యేమంటివి? 'మాలతి' యని యూరకుంటివి?" అనెను.

"మీరు—మాలతిని—ప్రేమించు—చున్నారు!" ఎట్టకేలకు కాంత భయముతోనే కొంచెము ధైర్యముఁ దెచ్చుకొని యా యర్ధవాక్యముఁ బూర్తిచేసెను. తల వ్రేలవైచెను. ముఖము లజ్జాపాండురమయ్యెను. పతి కడఁ గనులెత్తి చూడలేకపోయెను.

శ్రీని:—"మాలతినిఁ బ్రేమించుచున్నానా? మాటల కర్థమేమి? మాలతి నాకు సహోదరి కానంతమాత్రమేమైనది? నాతల్లి పెంచినది. నాతల్లికిఁ బెంపుడుఁ గూఁతురు. నాకుఁ బెంపుడుఁ జెల్లియ. నా ముద్దుల చెల్లియ! నీ విది తెలిసియే యున్నావుకదా! ఇప్పుడేమి? బాల్యమునుండియే నే నామెను మిక్కుటముగఁ బ్రేమించుచున్నాను."

"కాని, మీప్రేమ భగినీ ప్రేమకాదు!"

తటాలున ననెను కాంత. తత్క్షణమే యామెకుఁ బశ్చాత్తాప మయ్యెను. శ్రీనివాసున కత్యంతాశ్చర్య మయ్యెను! "ఈప్రేమ భగినీప్రేమ కాదు! ఏమి దారుణాఘాతము!" ఇప్పు డాతనికి కాంతహృద్గతము స్పష్ట మయ్యెను. అతని కధికదుఃఖ మొదవెను. కాని, యప్పటికిని విషాదముతో నగి, "అట్లయిన, కాంతా! పూర్వమే నే నామెను వరించి యుండనా? నిన్నేటికిఁ బెండ్లి యాడవలసివచ్చును?" అనెను.

పతి కాంతవృత్తిం గని యామెకుఁ గించిద్ధైర్య మొదవెను. "అప్పుడు మీ హృదయము మీకుఁ దెలిసి యుండలేదు."

"అట్లయిన నిప్పటికిని నా హృదయము నాకుఁ దెలియలేదనియే చెప్పవలసి వచ్చుచున్నది. ఏలన, నేనిప్పటికినిఁ బూర్వమువలెనే, మాలతియెడ భగినీప్రేమ మునుంచియున్నాను. నా కామెయందలి పూర్వపుప్రేమయందును నిప్పటిప్రేమయందును భేదము కనఁబడుట లేదు."

"ఇంతవఱకుఁ గానరాకున్నను ముందుముందైనఁ గనఁబడఁగలదు. ప్రేమము వృద్ధియగుటకుఁ బూర్వము దానిస్వరూప మిట్టిదని తెలియుట కఠినము. మన హృదయములు మన మెఱుఁగుట కష్టము. మనము తెలియఁజాలము. నే నిది యిట్లని చక్కఁగ నెఱుఁగుదును."

కాంతాహృదయము దృఢసందేహావృతమైనందుల కాతనికి మిక్కిలి దుఃఖమయ్యెను. తనపై వజ్రాఘాత మైనట్లుండెను. ఈమె సందేహము నేవిధముగఁ బరిహరింపవచ్చునో తెలియుటలేదు. "నా యే ప్రవర్తనముఁ గని నీ వివిధముగ నన్ననుమానించుచున్నావు?"

"మీపలుకులు, చూడ్కులు, నడకలు, మీహృద్గతమును బదేపదే వెలిపుచ్చుచున్నవి. అనేక సందర్భములలోఁ గష్టము లొదవుచుండుటవలనఁ, బ్రేమ వృద్ధియగుచుండెను. మీకు నట్లే యైయున్నది. మీకు మీ మాలతిపైనున్న ప్రేమ భగినీప్రేమయే యని మీ రిప్పటికిని భావించుచుండవచ్చును. కాని, నిజముగా నది యది కాదు. నేను దృఢముగాఁ జెప్పఁగలను. మీకు మాలతియెడ నున్నప్రేమ భగినీప్రేమకాదు—కాదు—కాదు—మీకు నిజముగ ప్రేమ మాలతిపై నున్నది. నాయం దేమాత్రమును లేదు."

"కష్టము లొదవుటవలనఁ బ్రేమవృద్ధి యగునని లోకు లనుకొనుటను బట్టియే నీవు ననుచున్నావు. మాలతిపై నాకు నిజముగఁ బ్రేమ కలదని యెట్టిచిక్కునుబట్టి యది వృద్ధిఁజెందినదని గ్రహించి యిట్లంటివి?" అని శ్రీనివాసరావు విరక్తిస్వరమున నడిగెను.

"నన్నుఁ బెండ్లియాడిన చిక్కునుబట్టి; నేను మీ సౌఖ్యమార్గమునకుఁ గంటక—"

కాంతాకంఠము దుఃఖపూర్ణమయ్యెను! విహ్వాల మయ్యెను. అహోరాత్రము లామె యింతవఱకు లోలోననే యణఁచిపెట్టుచుండిన దుఃఖమంతయు నొక్కపెట్టున, నిప్పు డశ్రుప్రవాహామార్గమున వెలువడెను. అత్యంత ప్రయాసతో నా దుఃఖము ద్రొక్కి యిట్లు పలుకసాగెను. "నేను మిమ్ము దుఃఖమునఁ ద్రోసితిని. నన్నుఁ బెండ్లియాడుటకుఁ బూర్వ మొక్క మాలతియే

ప్రశ్నింపలేదు. ఆ స్వల్పకాలమున నక్కడఁ దానకాక మఱొక్కరుండుటయు నాతనికిఁ దెలియలేదు. తా నేకాంతముగ నున్నానని భ్రమించి యాతఁడాత్మగతము వలె బిగ్గఱగానే యిట్లనెను. "ఆహాహా! ఎవ్వతెను నేను నామనఃపూర్వకముగఁ బ్రేమించుచుంటినో, యామెయే నాయందింత యవిశ్వాసముఁ బ్రకటింప వలయునా? నాపవిత్రప్రేమ నీవిధముగ శంకించి దారుణాఘాతములో నను సంభావింపవలయునా!"

మాలతికి తంద్రాభంగ మయ్యెను. ఆమె జనాంతిక మున నిట్లనెను: "దాదా! నీ కామెపైఁ బ్రేమలేదనియు, నాపైననే నీ ప్రేమయంతయుఁ గలదని శాంత భావించుచున్నదియా? నిజమేనా?"

"ఆఁ" ఒకానొక యంత్రము భంగి శ్రీనివాసుఁ డుత్తరమిచ్చెను.

మెల్లమెల్లగ శాంతయు నిచటికి వచ్చి చేరెను. మాలతి కడపటి ప్రశ్నయు, శ్రీనివాసుని యుత్తరము, మాత్రమె యామెకు వినఁబడియెను. నేఁటివఱకు శాంతకు కేవలము సంశయమే! నేఁ డామె మాలతీ శ్రీనివాసుల ప్రేమాలాపములను బ్రత్యక్షముగఁ జెవులార వినియెను! అత్యంత దుఃఖమొందెను. అంతట నామె తుఱ్ఱున నడచిపోయెను. గాఢాంధకారమున ముక్తావళీనీలప్రవాహ మామెపాదములకడఁ బ్రవహించుచుండెను. ఒక్కసా రామె యాకసమువంకఁ జూచెను; గాఢాంధకారవిలీనమైన సృష్టిభయంకర స్వరూపము నామె దీర్ఘకాలము దిలకించుచుండెను. ఆ సమీపముననే, శ్రీనివాసుఁ డతికుతుకముతో నామ మొసఁగిన "శాంతి నికేతన" భవన మస్పష్టముగ గోచర మగుచుండెను. ఆమె యావంకఁ గాంచుచుండెను. మనసున నెన్నెన్నియో విషయములు, మెఱుపువలెఁ గలిగెను. శాంత మనసున ననుకొనెను. "నే నెవ్వరిదను? ఎవ్వరిదానను? నా పతికి నేను లేను. మఱి, మ రెవ్వరిదాన? నాభర్తయే నన్ను బరామర్శింపకున్న, నింక నను బలుకరించువా రెవరు? ఇంట నెవరు పలుకరించువారు లేరు. లోకులైన నన్నెవ్వతెనుగ భావింతురు? లోకులమాట లటుండ, నాకే నాయందు విరోధము కలుగుచున్నది. ఇఁక నే బ్రదుకు టెందులకు? ఈ దుఃఖ మంతయు ననుభవించు టెందులకు? నే నిప్పుడు మరణించినను నెవ్వరికి నష్టము? ఈ తారక లుదయించుట మానునా? ఈముక్తావళి ప్రవహించుట మానునా? దినముఁ గడువ దినమువచ్చును. పుట్టినింటివారు నాలుగు దినము లేడ్తురు. ఊరకుందురు. పిమ్మట నందఱు నన్ను మఱతురు! కాని, నాసర్వస్వ ధనము, నాపతి, నేను జచ్చిన నేమిచేయుదురు? ఒక్కసా రింత యేడ్తురు; కన్నీరు తుడుచుకొందురు; కంటకము తొలఁగిపోయెనని యానందింతురు; కాని, కాని—"

చంచల దృష్టులతో నామె యొక్కమారు నలువంకలఁ జూచెను. ఆమెయుత్తమాంగము భ్రమణ మందసాగెను. పుడమిపై నంధకారము; ఆకసముపై నంధకారము; ముక్తావళిపై నంధకారము; శాంతపైనను నంధకారమే. ఆమె హృదయ ముప్పొంగసాగెను. తల బ్రద్దలగునట్లు వేదన కాసాగెను. ఆవ్యాకులస్థితిలో నామెయొక్క పరుగునఁ బోయి ముక్తావళీనదిలోఁ దటాలున దూకెను!

శాంత యటుఁ దుఱ్ఱున వెడలిపోవుటను మాలతీ శ్రీనివాసులు చూచి యుండిరి. ఆమె మనసున నేమున్నదియుఁ దెలియకుంటచే వా రామె కొంచెం దవ్వుల నిలచి యుండిరి. శాంత ప్రవాహమున దూకిన యామరుక్షణమే శ్రీనివాసుఁ డత్యాత్రముతో నానీట దూకెను. మొదటి మునుఁగుతో శాంతను బట్టి యొడ్డునకుఁ దెచ్చెను. ఈ విచిత్రదారుణదృశ్యమంతయుఁ దిలకించుచు మాలతి పాషాణవిగ్రహము భంగి స్తబ్ధయై నిలిచియుండెను.

## ౪

శ్రీనివాసరావు శాంత నామూర్ఛావస్థయందే తడిసిన వస్త్రములతోడనే స్వభవనమునకు మోసికొని వచ్చెను. ఒక్క పీఠమున నామెను బరుండఁజేసి స్మృతిగలిగించుటకు పలువిధ ముపచారము లొనర్చెను. స్వల్పకాలమున కామె కొడలు తెలిసెను. మెల్లమెల్లగఁ గనులు దెఱచెను. ఏప్రదేశము తనకంటఁ గంట బడదని యామె గంటఁ గాలముక్రింద భావించి యుండెనో యాప్రదేశముననే యిప్ప డామె యున్నది. ఎందామె యీవఱకు దేఁడులును

